05ATP27_05ATP27.qxd 22-04-2026 PM 11:24 Page 1



## కదిరి మున్సిపల్ కమిషనర్ బదిలీ

కదిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.కిరణ్‌కుమార్‌ను మాతృశాఖకు బదిలీ చేస్తూ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సురేష్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కిరణ్‌కుమార్ ఉద్యాన శాఖలో విధులు నిర్వహిస్తూ డిప్యూటేషన్‌పై కదిరి మున్సిపల్ కమిషనర్‌గా చేరారు. ఐదు సంవత్సరాల కాలంపూర్తి అయిన సందర్భంగా మాతృశాఖ ఉద్యాన శాఖలో ప్రభుత్వం జాయిన్ కావాలని ఆదేశాలు జారీ చేసింది.

## కెజిబివి టీచింగ్ సిబ్బంది సమస్యలపై ఎడికు వినతిపత్రం

**- బలవంతపు బదిలీలు ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం**



నిరసన వ్యక్తం చేస్తున్న కెజిబివి టీచింగ్,సిబ్బంది

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కి కెజిబివి ఫోరం జెఎసి తరఫున ఉమ్మడి జిల్లా చైర్మన్ డా.కె.విజయ్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కెజిబివి బోధనా సిబ్బంది ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ విధానంలో సేవలు అందిస్తున్నప్పటికీ, ప్రభుత్వం వారి హక్కులను పట్టించుకోకపోవడం బాధాకరమని తెలిపారు. ఎటువంటి స్పష్టమైన మార్గదర్శకాలు లేకుండా చేపడుతున్న జనరల్ ట్రాన్స్ఫర్స్ పూర్తిగా అన్యాయంగా, బలవంతంగా జరుగుతున్నాయని పేర్కొంటూ, వెంటనే వాటిని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే, గౌరవ ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పుల ప్రకారం కెజిబివి సిబ్బందిని రెగ్యులరైజ్ చేయడం, సమాన పనికి సమాన వేతం అమలు చేయడం, ఎంటిఎస్ హెచ్ఆర్ఏ భత్యాలు మంజూరు చేయడం తక్షణమే చేపట్టాలని స్పష్టం చేశారు.

## జనగణన కార్యక్రమంలో తమ కుటుంబ వివరాలు ప్రతి ఒక్కరూ స్వీయ నమోదు చేసి దేశ ప్రగతిలో భాగస్వామ్యులు కావాలి తహసిల్దార్ శేషారెడ్డి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసిల్దార్ శేషారెడ్డి

శింగనమల ఏప్రిల్ 22 ప్రభాతవార్త

జిల్లాలో ఏప్రిల్ 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు జనగణన 2027 కి సంబంధించిన స్వీయ నమోదు స్వీయగణన ప్రక్రియ కొనసాగుతోందని, జనగణన కార్యక్రమంలో తమ వివరాలు పూర్తిగా నమోదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంటాయని, ఇందులో ఎలాంటి అపోహలు లేకుండా జనగణనలో నమోదుకు సహకరించాలని తహసిల్దార్ శేషారెడ్డి విజ్ఞప్తిచేశారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు గత రెండు రోజులుగా జరుగుతున్న జనగణన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ జనగణనలో స్వీయ నమోదుచేసుకునే వారు మొబైల్ లో ఐతే వారు హెచ్.ఎల్.ఓ (హౌస్ లిస్టింగ్ యాప్) యాప్ నందు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఇది సులువైన ప్రక్రియ అని తెలిపారు. ఇలా ముందుగానే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం వల్ల సెన్సస్ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ సమయంలో మీ సమయం ఆదా అవుతుందనీ, మరియు సిబ్బంది త్వరగా జనగణనను పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ వివరాలను స్వీయ నమోదు చేయాలన్నారు.మీరు ఇచ్చే ప్రాథమిక వివరాలు అత్యంత గోప్యంగా సురక్షితంగా ఉంటాయనీ, ఈ డేటాను ఇతరులకు షేర్ చేయడం జరగదనీ, ఇది కేవలం సెన్సస్ డిపార్ట్‌మెంట్ వద్ద మాత్రమే ఉంటుందనీ, సదరు సమాచారం భవిష్యత్తులో మనకు అవసరమయ్యే వసతులు, అవసరాల కోసం ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేయడానికి ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు.

## డి2 సెక్షన్ ఇన్చార్జి ఏఈ గా రామాంజనేయులు బాధ్యతలు...

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త



బాధ్యతలు స్వీకరిస్తున్న రామాంజనేయులు

ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలోని సికేపల్లి ఏఈగా విధులు నిర్వహిస్తున్న రామాంజనేయులు బుధవారం ధర్మవరం డి2 సెక్షన్ ఇన్చార్జి ఏఈగా నూతన బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయనను డి 1 సెక్షన్ ఏఈలు నాగభూషణం, కనగానపల్లి మండల ఏఈ కొండారెడ్డి, ఉద్యోగులు సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఇన్చార్జి ఏఈ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే సంక్షోభానికి అడ్డుకట్టు

యల్లనూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయంతోనే సంక్షోభానికి అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఏపిసిఎన్ఎఫ్ లక్ష్మణ్‌నాయక్ ఆదేశాల మేరకు మేనేజర్లు డాక్టర్ నరేంద్ర, డాక్టర్ నవీన్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని చింతకాయమంద గ్రామానికి చెందిన రైతులు నాగలక్ష్మమ్మ, ఆదిలక్ష్మితో పాటు వెన్నపూసపల్లి యూనిట్ కల్లూరు గ్రామానికి చెందిన రైతు ఎం.లక్ష్మీదేవి పొలాల్లో విత్తనాలు విత్తన శుద్ధి చేసి, ఘనజీవామృతంతో పాటు విత్తనగుళికలతో సాగుచేయడం జరిగింది. ఇందులో సజ్జ, ఆముదం, కంది, గోరుచిక్కుడు, అనుములు 20 రకాల జీవవైద్య పంటలు సాగుచేయడం జరిగింది. విత్తనశుద్ధి వల్ల అధిక వేడిని తట్టుకునే శక్తి, అన్ని రకాల పోషకాలు పంటలకు అందుబాటులో ఉంటాయన్నారు. భూమిలో తేమ నిలువ శక్తి పెరుగుతుందని, భూమి కోతకు గురికాదని, పంట దిగుబడి పెరుగుతుందని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎం.సురేష్‌రెడ్డి, ఎంఇఒ ఎం.మధుకుమార్, విహెచ్ఏ డిటిటి రవీంద్ర, ఎఫ్ఎంటి తిరుపాలు, డిజిటల్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఐసిఆర్‌పిలు, టిఐ సిఆర్‌పిలు, రైతులు పాల్గొన్నారు.



విత్తన శుద్ధి చేస్తున్న దృశ్యం

## ప్రకృతి వ్యవసాయంపై పరిశోధనకు గ్రామాల్లో ఎస్ఐఎఫ్ఎఫ్ బృందం పర్యటన



పంట పొలాలను సందర్శిస్తున్న బృందం

గుడిబండ ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పద్ధతులను అధ్యయనం చేయడానికి ఎస్ఐఎఫ్ఎఫ్ సభ్యులు పర్యటించారు. ఎస్ఐఎఫ్ఎఫ్ సభ్యులు పుష్పలత, రమ్య, హర్కిషన్ బృందం మండలంలోని రామయ్యనహట్టి, జవనడుకు, బూదిపల్లి, కేకాతి గ్రామాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం చేపట్టిన రైతులను కలుసుకుని వారు అనుసరిస్తున్న పద్ధతులు, పంటల దిగుబడులు, ఖర్చుల తగ్గింపు వంటి అంశాలపై వివరాలు సేకరించారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులు లేకుండా ప్రకృతి విధానాలతో పంటలు సాగు చేస్తున్న తీరు గురించి బృందానికి వివరించారు. అలాగే రైతులు స్వయంగా తయారు చేసిన ఘనజీవామృతం,సీడ్ పెల్లెటైజేషన్ వివరాలను ఎస్ఐఎఫ్ఎఫ్ సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంటి రమేష్,ఆర్ వై ఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## దళిత యువకుడు అనుమానాస్పద మృతి

**న్యాయం చేయాలని దళితుల డిమాండ్**

గుడిబండ ఏప్రిల్ 22 ప్రభాతవార్త



విజయభాస్కర్ (23) (ఫైల్‌ఫోటో)

మండలంలోని మందలపల్లి గ్రామానికి చెందిన కరియప్ప కుమారుడు విజయభాస్కర్ (23) అనే దళిత యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళితులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తెదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ దళితులతో కలిసి మాట్లాడుతూ విజయభాస్కర్ మృతి వెనుక ఉన్న అసలు కారకులైన వారిని గుర్తించి ఈ ఘటనపై పారదర్శకంగా దర్యాప్తు చేసి,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కేసును త్వరితగతిన పరిష్కరించాలని దళితులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఎస్ఐ రమేష్ బాబు ఘటనాస్థలానికి చేరుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## ఒలింపియాడ్ ఫైనల్‌లో సత్తా చాటిన తాడిపత్రి శ్రీచైతన్య విద్యార్థులు



విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ప్రతిష్టాత్మక ఐఎన్‌టిఎస్ఒ ఒలింపియాడ్ ఫైనల్ ఫలితాల్లో తాడిపత్రి శ్రీచైతన్య బ్రాంచ్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య డైరెక్టర్లు సీమ, నాగేంద్రలు విద్యార్థులను అభినందించారు. ఇందులో 6వ తరగతి విద్యార్థిని ఎంసి హిరణ్యాకృతి గ్రాండ్ ప్రైజ్ ల్యాప్‌టాప్ అవార్డు సాధించడం విశేషం. శ్రీచైతన్య అకడమిక్ కరికులం, ప్రోగ్రామ్స్, ప్రణాళికలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో కీలకపాత్ర పోషించాయని ఉపాధ్యాయులు తెలిపారు. గ్రాండ్ ప్రైజ్‌ను ఏజిఎం సుబ్బారెడ్డి, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ రాధాకృష్ణనాయుడు, ప్రిన్సిపాల్ మధుకుమార్ చేతుల మీదుగా హిరణ్యాకృతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్స్ అక్బర్‌బాషా, నాగరాజు, ఒలింపియాడ్ ఇన్‌చార్జ్ తిమ్మారెడ్డి, క్లాస్ టీచర్ చంద్రకళ పాల్గొని విద్యార్థిని అభినందించారు. సంస్థ యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులోనూ ఇలాంటి విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## ఆసుపత్రిపాలెం-2 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం



పోషణ్ పక్వాడపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ఆసుపత్రిపాలెం-2 అంగన్‌వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఒ ఎస్.సాజిదాబేగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పిల్లలకు జంక్ ఫుడ్ అలవాటు చేయకుండా ఇంట్లో వండిన ఆహారాన్ని అలవాటు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే పెద్దలు పిల్లలకు కథలు, ఆటపాటల ద్వారా సమయం కేటాయించి స్క్రీన్ టైమ్ తగ్గించాలని తెలిపారు. అనంతరం తల్లిదండ్రులతో ఇంటిలో ఉండే వస్తువులతో విద్యా బొమ్మలను తయారు చేయించారు. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి వాటిని పూర్తిగా నిర్మూలించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఉమాదేవి, రామలక్ష్మి, అంగన్‌వాడి కార్యకర్త మాధురి, ఆయా మోహన కృష్ణవేణి, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తహశీల్దార్

అమడగూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో చలివేంద్రాన్ని తహశీల్దార్ మారుతిప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో వివిధ సమస్యల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు, వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణారెడ్డి, విఆర్‌ఒలు, విఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ,వైసీపీ వర్గాల మధ్య వివాదం రేపిన సోషల్ మీడియాలోపోస్ట్...!

**పరస్పరం ఒకరిపై ఒకరు దాడులు...!**

**ఇరువర్గాలు పోలీసులకు ఫిర్యాదు...**

**కేసులు నమోదు చేసిన పోలీసులు...!**

ధర్మవరం,ఏప్రిల్22,ప్రభాతవార్త



గొడవకు కారణమైన సోషల్ మీడియాలో పోస్టు

తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్,ఆయన బృందంపై వైసీపీకి చెందిన తాజామాజీ కౌన్సిలర్ మేడాపురం వెంకటేశ్ టిడిపి నాయకులను విమర్శిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్టును పెట్టాడు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మేడాపురం వెంకటేష్ తో వాగ్వాదానికి దిగడమే కాకుండా మాటా మాట పెరిగి దాడులకు దారితీసిన ఈ సంఘటన బుధవారంజరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... 25వ వార్డు వైసీపీ తాజామాజీ కౌన్సిలర్ మేడాపురంవెంకటేశ్ ఈనెల 19న సోషల్ మీడియాలో టీడీపీనాయకులపై అభ్యంతరకర పోస్టు చేశారు. దీంతో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్ అతనితోపాటు ఉన్న కొందరు టిడిపి నాయకులు వైసిపి తాజా మాజీ కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ తో వాగ్వాదానికి దిగారు. మాట మాట పెరిగి ఒకరిపై ఒకరు దాడులు సైతం చేసుకునే విధంగా పరిస్థితి చేయి దాటిపోయింది. స్థానికులు పరిస్థితిని గమనించి ఇరువర్గాలకు సర్ది చెప్పి పంపారు. అయితే సంఘటన జరిగిన సమయంలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న సంఘటనను వివరిస్తూ వన్ టౌన్ పోలీసులకు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసి కేసులు నమోదు చేయించారు, సోషల్ మీడియాలో అలా పోస్టు ఎందుకు పెట్టావు ఇది మంచిదికాదు అని వైసిపి కౌన్సిలర్ తో వాగ్వాదం ప్రారంభం కాగా ఇరువురిమధ్య వాగ్వావాదం జరిగి పరస్పర దాడులు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఇరువర్గాల నాయకులు కలుసుకుని కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. చివరికి ఈ ఘర్షణ పంచాయతీ పోలీసుస్టేషన్ కు చేరుకుంది. ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒన్ టౌన్ పోలీసులు కేసులు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నాట్టు తెలిపారు.

## పశువైద్యులపై చర్యలు తీసుకోవాలంటూ డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి



డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

తనకల్లు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

తనకల్లు మండల పరిధిలోని చీకటిమానుపల్లి గ్రామంలో జెర్సీ ఆవుకు జ్వరం రావడంతో వైద్యుల నిర్లక్ష్యంతో ఆవు మృతి చెందిందని పశువైద్యులపై చర్యలు తీసుకోవాలంటూ బుధవారం డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జునకు మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పారేశు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటిమానుపల్లి దళితవాడాకు చెందిన డి.రామన్న పది సంవత్సరాల నుండి రెండు జెర్సీ ఆవులు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాడన్నారు. మంగళవారం రాత్రి జెర్సీ ఆవుకు జ్వరం ఎక్కువగా ఉందని పశువైద్యాధికారికి ఫోన్ చేస్తే వారు ఫోను లిఫ్ట్ చేయలేదన్నారు. ఇక్కడ పని చేస్తున్న వెటర్నరీ అసిస్టెంట్లు వారానికి ఒక్కసారి కూడా డ్యూటీకి రారని, వారికి డబ్బులు ఇస్తే తప్ప ఇంజక్షన్ వేయరన్నారు. ఈ విధంగా నిర్లక్ష్యం చేయటం వల్ల ఆవు చనిపోయిందన్నారు. అప్పు చేసి ఆవును కొనుగోలు చేసిన తన కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వెటర్నరీ అధికారులపై చర్యలు తీసుకోవాలని, బాధితునికి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రైతులకు వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

రైతులకు వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం సబ్సిడీ ధరతో సరఫరా చేయనున్నట్లు వ్యవసాయాధికారులు తెలియచేశారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సోమవారం నుంచి వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం సబ్సిడీ ధరల్లో సరఫరా చేయనుందన్నారు. వ్యవసాయ పరికరాలు కావాలనుకునే రైతులు తమ మండల వ్యవసాయాధికారిని సంప్రదించాలన్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలో రైతులు పట్టాదారు పాసుబుక్కు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, ట్రాక్టర్ ఆర్.సి. పత్రంతో రావాలని అధికారులు తెలియచేశారు.

## మాజీ సిఎం వైఎస్ జగన్‌ను కలిసిన వసంత మౌలేశ్వరి

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



మాజీ సిఎంను కలిసిన వసంత మౌలేశ్వరి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కడప జిల్లా పులివెందుల పర్యటనకు వచ్చిన సందర్భంగా వైసీపీ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి వసంత మౌలేశ్వరి బుధవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. మాజీ సిఎం జగన్‌ను కలిసిన వారిలో ఆమెతో పాటు వార్డు ఇన్‌చార్జ్ వసంత నరసింహారెడ్డి ఉన్నారు.



చలి వేంద్రాన్ని ప్రారంభించిన దృశ్యం

## కోర్టుకు హాజరుకాని ఇద్దరు ముద్దాయిల అరెస్ట్

తనకల్లు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



ఓబులేసు , నాగరాజునాయక్

తనకల్లు మండల పరిధిలోని దేవలంతాండాకు చెందిన ఓబులేసు, పెనుగుండు తండారే చెందిన నాగరాజునాయక్‌లను కోర్టు ఆదేశాల మేరకు తనకల్లు పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. దేవలంతాండాకు చెందిన ఓబులేసు, పెనుగుండు తండా నాగరాజునాయక్‌పై గతంలో నమోదైన మద్యం సంబంధిత కేసులు విచారణలో ఉన్నాయి. ఈ కేసులకు సంబంధించి పలుమార్లు కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. దీంతో కోర్టు జారీ చేసిన నాన్‌బెయిలబుల్ వారెంట్ ఆధారంగా తనకల్లు పోలీసులు ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టి బుధవారం ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం ఇద్దరికీ 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. కోర్టు కేసుల్లో హాజరుకాకుండా తప్పించుకునే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, న్యాయస్థానం ఆదేశాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఎస్ఐ హెచ్చరించారు. కోర్టు విచారణలకు హాజరు కాకుండా తిరిగే వారిపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైతే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## కోర్టు భవనం పనులు ప్రారంభం

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



భవనంలో పనులు చేపడుతున్న దృశ్యం

తాడిపత్రి నియోజకవర్గానికి కొత్తగా మంజూరైన కోర్టు భవనం అసంపూర్తిగా ఉండడంతో సమస్యను తాడిపత్రి న్యాయవాదులు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే జె.సి కోర్టు భవనానికి అవసరమైన పనులను చేయించడం ప్రారంభించారు. ఈ సందర్భంగా సమస్యను విన్న వెంటనే ఆ సమస్యకు పరిష్కారం చూపుతూ కోర్టు భవనం పనులు చేయిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికి తాడిపత్రి న్యాయవాదుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## మండలానికి వైకుంఠ రథం వితరణ

**-కొనసాగుతున్న రాయల చారిటబుల్ ట్రస్ట్ సేవలు**

**-రూ.2.60 లక్షలతో వైకుంఠ రథంను అందుబాటులోకి తెచ్చిన ట్రస్ట్**

యాడికి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త





అందచేసిన వైకుంఠ రథం

మండల పరిధిలోని రాయలచెరువు గ్రామం రాయల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి శ్రీనివాసులు వైకుంఠ రథమును బుధవారం గ్రామ పెద్దలకు అందించారు. రాయల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2.60 లక్షలతో వైకుంఠ రథాన్ని వెచ్చించి రాయలచెరువు గ్రామానికి అందించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ వైకుంఠ రథాన్ని యాడికి మండలంలోని ప్రజలు ఎవరైనా కూడా వినియోగించుకోవచ్చని ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి శ్రీనివాసులు పేర్కొన్నారు. మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు అనే పాటను గుర్తుచుకుని వైకుంఠ రథమును సమాజానికి వితరణ గావించడం పట్ల ట్రస్ట్ చైర్మన్, సభ్యులకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



వేడుకకు హాజరైన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రి పట్టణంలోని నంద్యాల రోడ్డులో వున్న ఎస్ఎల్ఎన్ వరహాలు తోట కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన వివాహ వేడుకకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యాడికి పట్టణంలోని మార్కండేయస్వామి ఆలయంలో జరిగిన భావనారుషీశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం వేదపండితులు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిని వేద మంత్రాలతో ఆశీర్వదించారు.

## మాజీ సిఎం జగన్‌ను కలిసిన ఫయాజ్‌బాషా

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



మాజీ సిఎం జగన్‌తో మాట్లాడుతున్న ఫయాజ్‌బాష

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కడప జిల్లా పులివెందుల పర్యటనకు వచ్చిన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి, వీరాపురం ఫయాజ్‌బాషా ట్రస్ట్ చైర్మన్ ఫయాజ్‌బాషా ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పులివెందులకు చేరుకున్న వైఎస్ జగన్‌కు స్థానిక నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఫయాజ్‌బాషా వైఎస్ జగన్‌ను కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక అభివృద్ధి అంశాలపై వారు చర్చించినట్లు సమాచారం.

## నూతన ఎస్ఐగారంగడుయాదవ్

అగళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



పదవీ బాధ్యతలు చేపడుతున్న నూతన ఎస్ఐ

అగళి మండలానికి నూతనసబ్ ఇన్స్‌పెక్టర్‌గా రంగడుయాదవ్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. వీరు గతంలో పరిగి ఎస్ఐగా పనిచేస్తూ అగళి మండలానికి బదలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో, కర్ణాటక మద్యం, బెల్టు షాపులనిర్వహణ, పేకాటజూదం, మట్కా వంటి వాటిని అరికడతామని, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు.

## మండల స్థాయిలో అంగన్వాడీ శాఖ పోషన్ పక్వాడ్



కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి ఉమేష్

అగళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

గత వారం రోజులుగా ప్రతి పంచాయితీలోనూ ఐసిడిఎస్ శాఖ వారు పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని మధూడి ఉన్నతపాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం సిడిపిఒ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజడ్పిటిసి ఉమేష్ హాజరయ్యారు. ఐసిడిఎస్ శాఖ చిన్నారులు,బాలింతలు,గర్భవతులు కిశోరబాలికల కోసం ఏఏపోషక పదార్థాలను అందిస్తుందన్న విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తిప్పేస్వామి, ప్రధానోపాధ్యాయులు ప్రభు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించండి

### - ప్రధానోపాధ్యాయులు జి అరవింద్

రామగిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



బడిలో చేరిన విద్యార్థులు

రామగిరి మండలం పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి అరవింద్ బడి పిలుస్తోంది ప్రత్యేక నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం పేరూరు, ఏడు గుర్రాల పల్లి,పి కొత్తపల్లి, కురుగొండ్ల కాలనీ తదితర గ్రామాలను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులను నేరుగా కలిసి ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న డిజిటల్ విద్యాబోధన, శిక్షితులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధన, వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రెమిడీయల్ శిక్షణ తరగతుల ద్వారా, మంచి నాణ్యమైన విద్యా బోధనను, విద్యతోపాటు పాఠ్యతర అంశాలైన స్కాటింగ్లో శిక్షణ, యోగ శిక్షణ , క్రీడలలో మంచి ప్రావీణ్యము కలిగిన ఉపాధ్యాయులచే శిక్షణను అందిస్తున్నామని తెలియజేశారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే బోధనను అందిస్తున్నామని తెలియజేశారు. ఆరవ తరగతి నందు 18 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్చుకొనడం జరిగినది. ఈనాటి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు మురళీమోహన్, రాజ్యలక్ష్మి చంద్రకళ, ఎస్ ప్రసాద్, పి రవికుమార్, జీ వారాది బాలరాజు ఇర్ఫాన్ నరేష్ దిళిలీగి గాయత్రి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రమాద వశాత్తు ఇల్లు దగ్ధం

అగళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



ఇల్లు దగ్ధమైన దృశ్యం

మండల పరిధిలోని రామనపల్లి గ్రామంలో ఒక ఇల్లు ప్రమాద వశాత్తు దగ్ధమైంది. శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంటిలో నూతన ఇల్లు నిర్మించుకోవడానికి ఇంటి కసామాగ్రిని అందులో ఉంచారు. పాత బడి నగుడిసె ఇంటిలో వాటిని భద్రపరిచారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో సదరు ఇల్లు, గుడిసె పూర్తిగా కాలి బూడిదైంది. అక్కడ పొయ్యిలు,వేపచెట్ల పలకలు, ఇంటి సామాగ్రి దాదాపు75వేలువిలువగల వస్తువులు కాలిబూడిదయ్యాయి. కళ్లముందేఆ ఇల్లు, గుడిసె కాలి బూడిదవ్వడంతో బాధితుడు కన్నీటిపర్యంతమయ్యారు. సదరు వ్యక్తికి న్యాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## సకాలంలో పంట రుణాలు రెన్యూవల్ చేసుకోండి

బత్తలపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని స్టేట్ బ్యాంకు నందు ఖరీఫ్ సీజన్లో పంట రుణాలు పొందిన రైతులు సకాలంలో వడ్డీలు. చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని బత్తలపల్లి శాఖ బ్యాంకు మేనేజర్ కొంకా చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గడువులోగా రైతులు పంట రుణాలు రెన్యూవల్ చేసుకుంటే వడ్డీలేని రుణం, బీమాకు అర్హులవుతారన్నారు. జూన్ 30 వరకు ఆయా గ్రామాల రైతులు రుణాలు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. గత ఏడాది పంట రుణం తీసుకున్న గడువులోగానే రెన్యూవల్ చేసుకోవాలన్నారు. అంటే గత ఏడాది తీసుకున్న తేదీకి ఒక్క రోజు ముందుగానే రెన్యూవల్ చేసుకోవాలన్నారు. తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వడ్డీకి అర్హులవుతారన్నారు. కావున ఆయా గ్రామాల రైతులు పట్టాదారు పాసుపుస్తకం, వన్బీ, బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్ కాపీలతో పాటు జామీనుదారునితో బ్యాంకులో సంప్రదిస్తే రుణాలు రెన్యూవల్ చేస్తామన్నారు. బ్యాంకులో మొత్తం 2వేల మందికిపైగా రైతులు పంట రుణాలు పొందినట్లు వివరించారు. కావున ఆయా గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు. మరిన్ని వివరాలకు బ్యాంకు అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

## కొల్లాపురదమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న వైకాపా ప్రముఖులు



వేడుకల్లో పాల్గొన్న జడ్పిటిసి అనంతరాజ్, హలుకూరు కాంతరాజు,దృశ్యం

అమరాపురం ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని గౌడనకుంట గ్రామంలో బుధవారం జరిగిన కొల్లాపుర దమ్మ జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు నిర్వహించారు. స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన విందు కార్యక్రమం నందు వైకాపా సీనియర్ నాయకులు రొల్ల జడ్పిటిసి బి. అనంతరాజు, మాజీ మంత్రి నరసేగౌడ్, రాష్ట్ర బీసీ విభాగపు వైకాపా ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, సీనియర్ నాయకులు అశ్వత్ నారాయణ, వైకాపా కన్వీనర్లు నరసింహారెడ్డి, త్రిలోక్నాథ్ ,న్యాయవాది రంగనాథ్, జడ్పిటిసి భూతరాజు, స్థానిక నాయకులు జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నారాయణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, వైకాపా సీనియర్ నాయకులు గాలి దానేగౌడ్, హలుకూరు సురేష్, ప్రసాద్, ఆటో తిప్పయ్య, సురేష్, మల్లికార్జున, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన ప్రముఖులకు వైకాపా సీనియర్ నాయకులు రామలింగప్ప, రంజిత్, వీరాఖ్యాత రాయప్ప తదితరులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవత ఉత్సవాల్లో పాల్గొని అనంతరం విందు భోజనంలో పాల్గొన్నారు.

## దండి మార్చ్ 2.0" పై అవగాహన




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బుక్కపట్నం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.ఎన్. రవికుమార్ అధ్యక్షతన "దండి మార్చ్ 2.0" పేరుతో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఐజీపీ ఈగల్ బ్రాంచ్ ఆదేశాల మేరకు, వైబ్రెన్స్ ఆఫ్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈగల్ ఎస్సై శ్రీహరి, బుక్కపట్నం ఎస్సై నారాయణ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈగల్ ఎస్సై శ్రీహరి మాట్లాడుతూ, దేశాన్ని ప్రేమించే యువత డ్రగ్స్ జోలికి వెళ్లరని, తాత్కాలిక ఆనందాల కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ప్రతిఒక్కరి లక్ష్యంగాఉండాలని పిలుపునిచ్చారు. బుక్కపట్నం ఎస్సై నారాయణరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులు ప్రేమ వ్యామోహంలో పడకుండా బాధ్యతతో చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల పట్ల ప్రేమ, దయ, జాలి కలిగి ఉండాలని, సమాజంలో జరిగే అసాంఘిక కార్యకలాపాలను గమనించిన వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.వైబ్రెన్స్ ఆఫ్ కలాం ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ రమేష్ బాబు మాట్లాడుతూ దండి మార్చ్ 2.0" సైకిల్ యాత్ర మార్చి 6న అనంతపురం నుండి ప్రారంభమై ఏప్రిల్ 22న విశాఖపట్నానికి చేరుకుందని తెలిపారు.రాష్ట్రంలోని అన్నినియోజకవర్గాల్లో డ్రగ్స్ నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా 100 మీటర్ల జెండాతో ర్యాలీ నిర్వహించి యువతలో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జి. ఓబిలేసు, శ్రీనివాసులు, రాజ్మహమ్మద్, దస్తగిరి,ఆనంద్,నాగేంద్ర, భారతి, వెంకటనారాయణ, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం



తాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేస్తున్న ఎంపీటీసీ సభ్యులు

వజ్రకరూరు ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్ లో బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని తూతూమంత్రంగా నిర్వహించారు. ఈసమావేశానికి పలువురు అధికారులు, ఎంపిటిసి సభ్యులు గైర్హాజరయ్యారు. సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు ఇవ్వాలని ఎంపీపీ దేవి ఎంపీడీవో రవి ప్రసాద్ కు సూచించారు. కొనకొండ్ల నీటి సమస్యను పరిష్కరించాలని ఎంపీటీసీ సభ్యు లు వినతి పత్రాన్ని అందజేశారు. జల ద్వారా జల హారతి పథకాన్ని అన్ని గ్రామాల్లో అమలు చేయాలని ఎంపీడీవో సూచించారు. ఉపాధాని కూలీలకు వేతనాలు ప్రభుత్వం విడుదల చేసినట్లు ఏపీవో విమల తెలిపారు. ఎంపీటీసీ సభ్యుల గౌరవ వేతనాలు అందించాలని ఎంపీడీవోను కోరారు.

## విద్యుత్ అంతరాయంపై ఏఈకి ప్రజల వినతి...!

ధర్మవరం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



విద్యుత్ శాఖ ఏఈనాగభూషణంకు వినతిపత్రం అందిస్తున్న 23వ వార్డు ప్రజలు

పట్టణంలోని 23వ వార్డులో గత మూడునెలలుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. దీంతో మంచినీటి సరఫరా వచ్చిన సమయంలో కరెంటు ఉం దకపోవడంతో తాగునీటి కోసంఇబ్బందులుపడుతున్నామని వార్డుప్రజలు ఆ వార్డు టీడీపీ ఇన్చార్జ్ అద్రమ హేళ్కు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ప్రజలతో కలిసి బుధవారం విద్యుత్ శాఖ కార్యాల యానికి వెళ్లి ఏఈ1 నాగభూషణంను వినతిపత్రం అందజేశారు. ఏఈ స్పందిస్తూ విద్యుత్ అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకుంటామనిహామీ ఇచ్చారు.

## బీసీలకు కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీల అమలుకై 26న 'వైఎస్సార్సీపీ బీసీ గళం'

### - ఉరవకొండలో పోస్టర్లను ఆవిష్కరించిన వైఎస్సార్సీపీ బీసీ సెల్ నాయకులు



బీసీ గళం పోస్టర్లను విడుదల చేస్తున్న వైఎస్సార్సీపీ బీసీ విభాగం నాయకులు

ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

బీసీలకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఈనెల 26వ తేదీన అనంతపురంలోని లలితకళా పరిషత్లో 'వైఎస్సార్సీపీ బీసీ గళం' కార్యక్రమం జరుగుతుందని పెద్దఎత్తున బీసీలు తరలివచ్చి జయప్రదం చేయాలని వైఎస్సార్సీపీ బీసీ విభాగం నాయకులు పిలుపునిచ్చారు. ఉరవకొండ పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో బుధవారం బీసీ సెల్ ఉరవకొండ తాలుకా అధ్యక్షులు డిష్ సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోకుల పుల్లయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నవీన్కుమార్, జిల్లా అధ్యక్షులు దేవేంద్ర, జిల్లా కార్యదర్శి గోవిందు, ఉరవకొండ రూరల్ అధ్యక్షులు ధనుంజయ, పట్టణ అధ్యక్షులు జోగి హనుమంతు స్థానిక నాయకులతో కలిసి బీసీగళం పోస్టర్లను విడుదలచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ బీసీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ గళం కార్యక్రమానికి అనంతపురం, సత్యసాయి, కర్నూల్, నంద్యాల, కడప జిల్లాలకు సంబంధించిన బీసీలు, నాయకులు హాజరవుతారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చి 22 నెలలు కావస్తుండగా బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఈ సభ ద్వారా హామీల అమలుకై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ బీసీ కమిటీల నాయకులు వడ్డే ఆంజినేయులు, రామకృష్ణ, భీమా, సుధాకర్, నీలప్ప, మాబు, రామాంజినేయులు, మహానంది, ఇంద్రావతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## షరా మామూలే..కుళాయిలకు దుర్వాసనతో కూడిన నురుగనీరు..!

### - నెలలు గడుస్తున్నా సమస్యను గుర్తించి పరిష్కరించని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు



11వ వార్డులో కుళాయిలకు సరఫరా అయిన దుర్వాసనతో కూడిన నురుగ నీరు

ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని 11వ వార్డు పార్కు ఆంజినేయస్వామి ఆలయం వెనుక పలు ప్రాంతాల్లోని కుళాయిలకు బుధవారం కూడా షరా మామూలే అన్న చందంగా దుర్వాసనతో కూడిన నురగ నీరు సరఫరా అయింది. ఈ ప్రాంతంలో తాగునీటి పైప్లైన్లలోకి డ్రైనేజీ నీరు కలిసి కలుషితం అవుతుండగా దాదాపు 3 నెలల కాలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. అయితే పత్రికల్లో వార్తలు వచ్చినపుడు మాత్రమే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కాలనీలో కంటి తుడుపు చర్యగా పర్యటించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పి వెళ్లిపోతారని ఆ తరువాత పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. తాగునీటిలోకి డ్రైనేజీ నీరు ఎక్కడ కలుస్తోందో ఇప్పటి వరకు గుర్తించపోవడం ఏంటని తాము ఇంకెన్నాళ్ళు ఇబ్బందులు ఎదుర్కోవాలని వారు ప్రశ్నిస్తున్నారు. కుళాయిలకు వచ్చే నీళ్ల దుర్వాసనతో నురగగా వస్తుండటంతో తాము తప్పనిసరి పరిస్థితుల్లో ప్రతిరోజూ పదుల రూపాయలు ఖర్చుపెట్టి కొనగోలు చేసుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమస్య పరిష్కారానికి కచ్చితమైన చర్యలు చేపడుతారో లేదో వేచి చూడాల్సి ఉంది.

## అధైర్య చెందకండి పార్టీ అండగా ఉంటుందిరాష్ట్ర కన్వీనర్ పాండురంగప్ప

రొళ్ల ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):

మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు దశరథ రామయ్య శెట్టి బుధవారం మృతి చెందారు. సమాచారం అందుకున్న రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప దశరథ రామయ్య శెట్టి నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పలకరించి ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు అన్ని వేళలా పార్టీ కార్యకర్తకు అండగా టిడిపి నిలుస్తుందన్నారు.ఇప్పటికీ చెక్కుచెదరకుండా అధికారం,ప్రతిపక్షం అనే తేడా లేకుండా అనుక్షణం తెలుగు ప్రజలకు సేవలందించగలుగుతుందంటే దానికి కారణం కార్యకర్తలే అన్నారు. కుటుంబానికి ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని దిగులు చెందాల్సిన అవసరం లేదని కుటుంబ సభ్యులకు రాష్ట్ర కన్వీనర్ పాండురంగప్ప భరోసా ఇచ్చారు.

## "పిల్లలను జంక్ ఫుడ్కి దూరంగా ఉంచండి

### పోషక ఆహారానికి అలవాటు చేయండి":సిడిపిఓ సరస్వతి

తాడిమర్రి ఏప్రిల్ 22 (ప్రభాతవార్త)



"పోషణపక్వాడ" సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ సరస్వతి

తాడిమర్రి బీసీ కాలని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం "పోషణ పక్వాడ" కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ సరస్వతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ సరస్వతి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, మరియు చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో 15 రోజులపాటు పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందని బత్తలపల్లి ప్రాజెక్టు సిడిపిఓ సరస్వతి అన్నారు. ముఖ్యంగా చిన్నారులను 0.3 సంవత్సరాల చిన్నారుల్లో మెదడు అభివృద్ధి చెందే అవకాశం ఉన్నందువల్ల జంక్ ఫుడ్ కి, ఆయిల్ పదార్థాలకు దూరంగా ఉంచాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే విలువైన పోషక ఆహారాన్ని పిల్లలకు అందేలా తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాలను తీసుకురావాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు లలితమ్మ, దేవమణి, చంద్రమ్మ, మరియు అంగన్వాడీ టీచర్లు భారతి, విజయలక్ష్మి, సుగుణమ్మ, ఆదెమ్మ, నాగలక్ష్మి, హరిత, అలివేలమ్మ, ఈశ్వరమ్మ, చెన్నమ్మ, అశ్విని, వెంకటనారాయణమ్మ, నాగమణి, చైతన్య, అరుణమ్మ తో పాటు పెద్ద ఎత్తున గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు,

## గ్రామం లో మురుగు నీటి సమస్య తీర్చిన తెలుగు యువత జిల్లా కార్యదర్శి

పరిగి ఏప్రిల్ 22(ప్రభాత వార్త ):




జేసీబీతో కాలువలో మురుగు నీరు తొలగిస్తున్న దృశ్యం

శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం కోడిగెన హళ్లి పంచాయతీ పెద్దరెడ్డి పల్లి గ్రామం మారుతీనగర్ లో డ్రైనేజ్ లేక మురికి నీరు రోడ్లపై వస్తున్నందున దోమల బెడద ఎక్కువగా ఉన్నందున గ్రామస్థులు డి ఎన్ ప్రవీణ్రెడ్డి తెలియచేయడంతో ప్రవీణ్ రెడ్డి వెంటనే స్పందించి పంచాయతీ సెక్రటరీ తో మాట్లాడి జేసీబీ సాయంతో కాలువ తవ్వించి మురికి నీరుని కాలువ ద్వారా పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలో డి ఎన్ ప్రవీణ్ రెడ్డి మరియు కోడిగెనహళ్లి పంచాయతీ సెక్రటరీ అరుణ మరియు గ్రామస్థులు పాల్గొనడం జరిగింది గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సవిత కు కృతజ్ఞతలు తెలియచేశారు

## గిరిజనుల నీటి కోరిక తీర్చిన మంత్రి సవితమ్మ

### -నూతన బోరుబావిలో పుష్కలంగా నీళ్లు పడడంతో...ఆనందం వ్యక్తం చేస్తున్న మిషన్ తండా గిరిజనులు -దగ్గరుండి పనులు పరిరక్షించిన...సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర

గోరంట్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



బోరుబావి తవ్వకాల్లో టిడిపి నేతలు

మా గిరిజన తండాలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురై గొంతు ఎండుతోందని మంత్రి సవితమ్మ దృష్టికి మిషన్ తాండ గిరిజనులు తీసుకుపోవడంతో వెంటనే స్పందించి ఆగమేఘాల మీద నూతన బోరు బావి తవ్వకాలు చేపట్టడంతో ఆ బోరుబావిలో నీరు పుష్కలంగా పడడంతో ఆ గిరిజనుల్లో ఆనందం వెల్లుబికింది. అయితే నూతన బోరు బావి తవ్వకాల పనులను బుధవారం స్థానిక సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం మనోహర్, జయచంద్రరెడ్డి, మూర్తి, సన్నీ, ఇర్షాద్, గంగాధర్, మల్లి, వెంకటరమణ, పరమేష్నాయక్, బిజెపి అశ్వర్థ, అంజి, రంజిత్నాయక్, రమేష్నాయక్, గంగాధర్నాయక్, రామాంజనేయనాయక్, రాజునాయక్, శ్రీనివాస్నాయక్, సోమలానాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25 నుంచి మే 3 వరకు శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు..

### ఏప్రిల్ 30 న గురువారం కనుల పండగగా కళ్యాణోత్సవం. మే 1 న అత్యంత వైభవంగా రథోత్సవం.



శ్రీ సంగమేశ్వర స్వామి రథం (పాత చిత్రం)

కొత్తచెరువు ఏప్రిల్ 22 ప్రభాతవార్త

కొత్తచెరువు మండల కేంద్రం బుక్కపట్నం చెరువు కింద వెలసిన సుప్రసిద్ధ శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం లో శ్రీ ప్రసన్న పార్వతి సమేత సంగమేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు స్వ స్తి శ్రీ పరాభవ నామ సంవత్సర వైశాఖ మాస శుద్ధ నవమి శనివారం ఏప్రిల్ 25 తేదీ నుంచి మే 03 తేదీ వరకు బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడతాయని ఆలయ ధర్మకర్త లు కేసి మనోహర్ కె .నటరాజ్ మరియు కందికేరి సంగప్ప కుటుంబ సభ్యులు ,అర్చకులు వికటకవి సాయినాథ్ తెలిపారు బ్రహ్మోత్సవాల వివరాలు.. ఏప్రిల్ 25న శనివారం సాయంత్రం 6 గంటలకు ద్వజారోహణము, ఏప్రిల్ 26 న ఆదివారం సాయంత్రం 6 గంటలకు హంస వాహనము, ఏప్రిల్ 27 సోమవారం సాయంత్రం 6 గంటలకు బృంగి వాహనము, ఏప్రిల్ 28 మంగళవారం 6గంటలకు శేష వాహనము (కమ్మ పాలెం),29 న బుధవారం సాయంత్రం 6 గంటలకు నంది వాహనము, 30వ తేదీ గురువారం రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు కళ్యాణోత్సవము, మే 1 న శుక్రవారం 11 గంటలకు అత్యంత వైభవంగా రథోత్సవ కార్యక్రమం, మే 2 న శనివారం సాయంత్రం 7 గంటలకు పార్వటోత్సవం (గుర్రం), మే 3న ఆదివారం ఉదయం 9 గంటలకు వసంతోత్సవం, పుష్ప యాగ, ఊంజల్ సేవ తో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

## మోడీని ఉగ్రవాది అనడం...మీలోని ఉగ్ర ప్రేమే

### - మోడీని ఉగ్రవాదన్న ఖర్గే బేషరతుగా క్షమాపణ చెప్పాలి
### - బీజేపీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్

గోరంట్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు

మల్లికార్జున ఖర్గే 140 కోట్ల మంది భారతీయులకు ప్రతినిధిగా ఉన్న ప్రధాని నరేంద్రమోడీని ఉగ్రవాది అనడం మీ దేశ వ్యతిరేక విధానాలకు నిదర్శనమని బిజెపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు దేశంపై విషం చిమ్మే మీ పార్టీ నాయకులు ఈ ఉగ్ర ప్రేమ గురించి దేశ ప్రజలకు ఇప్పటికైనా సమాధానం చెప్పాలన్నారు. వందలాది మంది భారతీయుల ప్రాణాలు తీసిన మసూద్ అజహర్ను "మసూద్ అజహర్ జీ" అని సంబోధించిన మీ రాహుల్గాంధీ సంస్కృతి ఏంటన్నారు. ముంబై దాడుల సూత్రధారి హాఫీజ్సయ్యద్ను "హాఫీజ్ సాహెబ్" అని గౌరవించిన దిగ్విజయ్సింగ్ మాటలు దేశభక్తా ? దేశ పార్లమెంటుపై దాడి చేసిన అఫ్జల్గురును "అఫ్జల్ గురుజీ" అని కీర్తించిన మీ నాయకులకు ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉందా అని ప్రపంచాన్ని వణికించిన ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్ను "ఒసామా జీ" అని సంబోధించి, మతపరమైన ఓట్ల కోసం మీరు పాకులాడటం నిజం కాదా అన్నారు. ఇండియన్ ముజాహిదీన్ అనేది అసలు ఉగ్రవాద సంస్థే కాదని వెనకేసుకొచ్చిన మీ చరిత్రను ప్రజలు మర్చిపోతారనుకుంటున్నారా అని ప్రశ్నించారు. దేశం కోసం పనిచేసే నాయకుడిని విమర్శించే ముందు, ఉగ్రవాదులకు గౌరవ వాచకాలు తగిలించే మీ పార్టీ నైజాన్ని ప్రజలు ఎందుకు క్షమించాలన్నారు. ఇటువంటి చౌక బారు మాటలు మాట్లాడి దేశంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కూడా కోల్పోయిందన్నారు. అయినా బుద్ది రాలేదని రాజకీయ లబ్ది కోసం ఏ పనైనా చేయటానికి వెనుకాడని కాంగ్రెస్ను త్వరలోనే ప్రజలు పూర్తిగా మర్చిపోయే కాలం దగ్గరలో ఉందన్నారు. మీరు మాట్లాడిన మాటలకు వెంటనే దేశ ప్రజలకు ప్రధాని నరేంద్రమోడీకి క్షమాపణలు చెప్పాలని బిజెపి డిమాండ్ చేస్తోందన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి

### - మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీనివాస్

గుంతకల్లు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



ఇంజనీరింగ్ సిబ్బందితో మాట్లాడుతున్న మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీనివాస్

పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా వార్డుల్లో నీటి సరఫరాలో సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. వేసవిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా రెండు, మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. నీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను ఆయన కర్న్ కాక్ (వాటర్మెన్లు) సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా హాట్ స్పాట్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్అలీ, డిఈలు షబానా, సుమ, ఏఈలు హరికృష్ణ, ప్రతాప్, సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ రాము, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ షాపులకు బహిరంగ వేలం

గుత్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



మున్సిపల్ కార్యాలయంలో వేలం నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలో ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా ఉన్న 8 మున్సిపల్ షాపుల నిర్వహణ కోసం బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. షాపుకు 25 వేల రూపాయల చొప్పున తిరిగి చెల్లించని డిపాజిట్ను జమ చేసిన ఆసక్తిదారులు వేలంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గతంలో కంటే ఈ ఏడాది 19,784 రూపాయలు అధికంగా ఆదాయం సమకూరింది. గతంలో 8 షాపులకు 25,816 అద్దె రూపేనా ఆదాయం వస్తుండగా, ప్రస్తుతం వేలం దారులు 45,600 రూపాయలకు వేలం పాడి షాపులను దక్కించుకున్నారు. మూడు సంవత్సరాలకు ఒకసారి 33.3 శాతం అద్దె పెంచుతూ దానిపై జిఎస్టి చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ జబ్బార్మియా తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు, రెవెన్యూ అధికారి దాశరథి, మురళి, ఫయాజ్, మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బడి పిలుస్తోంది...అంటూ విద్యార్థుల ర్యాలీ

గుత్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల,ు సంరక్షకులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని హెచ్ఎం కేశవనాయుడు పేర్కొన్నారు. మండలంలోని జక్కలచెరువు ఆర్ఎస్ గ్రామంలో బుధవారం బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. బడికి పోదాం చదువుకుందాం... ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. విద్య కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ఈ సందర్భంగా హెచ్ఎం వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళ్యాణి, సుప్రియ, నాగరత్న, రామాంజనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 22-04-2026 PM 10:36 Page 1



# గౌడనకుంట దేవత ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర కమిషన్ సభ్యులు, రాష్ట్ర చైర్మన్



వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకుల దృశ్యం

**అమరాపురం ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గౌడనకుంట గ్రామంలో బుధవారం జరిగిన కొల్లాపురదమ్మ జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు నిర్వహించారు. దేవత ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులను రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సోదరుడు చంద్రప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన విందు కార్యక్రమం నందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ మాజీనియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మండల క్లస్టర్‌కన్వీనర్ నవీన్‌కుమార్,టిడిపి యువనాయకుడు నాగోనపల్లి మంజునాథ్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు,కన్వీనర్ నాగరాజు, మహేంద్ర గ్రానైట్ యజమాని నాగభూషణ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉగ్ర నరసింహ, మాజీ సర్పంచ్ విశ్వేశ్వర, మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయరామప్ప, గురు సిద్ధప్ప, మల్లికార్జున, నగేష్ , డీలర్ నాగరాజుతదితరులు విచ్చేసిన ప్రముఖులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# కేజీబీవీలో సరస్వతి విగ్రహ ప్రతిష్ట



పాఠశాలలో నూతనంగా ప్రతిష్టించిన సరస్వతి విగ్రహం

**వజ్రకరూర్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

మండలంలోనితట్రకల్ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పగడాల పెద్ద చలపతి ఫౌండేషన్ విద్య సాంస్కృతిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. విగ్రహ దాత ప్రొఫెసర్ పగడాల చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఫౌండేషన్‌ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. చిన్న వయస్సు నుండి ఆధ్యాత్మికత అలవర్చుకోవాలన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం రోజున పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం.తో పాటు, మండలం లో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు మార్కులు వచ్చిన విద్యార్థులకు ప 10 వేల రూపాయలను ప్రోత్సాహక బహుమతిగా అందిస్తున్నామన్నారు. నేటి సమాజంలో పిల్లలు తమ తల్లిదండ్రులను, గురువులను గౌరవించే విధంగా నడుచుకోవాలన్నారు. విద్యార్థులు మొబైల్ కు బానిస కాకుండా ఆచారాలు,సంప్రదాయాలు, మన కట్టుబాట్లు, ఇతరులకు సహాయం చేసే గుణం అలవరుచుకోవాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ధనలక్ష్మి ఆయనను సన్మానించారు.

# సబ్ జూనియర్ జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన సత్యసాయి జిల్లా క్రీడాకారులు...!

**ధర్మవరం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**



జాతీయ హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఏప్రిల్ 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్ పట్టణంలో జరుగనున్న జాతీయస్థాయి అస్మిత సబ్ జూనియర్ బాలికల హాకీ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లా ధర్మవరంకు చెందిన మధురిమా బాయి,వైష్ణవి, దివ్య, హర్షిత, శివగంగ ఎంపికైనట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బి. సూర్యప్రకాష్ తెలియజేశారు. రాష్ట్ర జట్టుకు ధర్మవరంకు చెందిన సాయికుమార్ కోచ్ వ్యవహరించనున్నారు.రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులను హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రటరీ బి. సూర్య ప్రకాష్, హాకీ సత్యసాయి జిల్లా గౌరవ అధ్యక్షులు బండి వేణుగోపాల్, పళ్ళెం వేణుగోపాల్, హాకీ సత్యసాయి జిల్లా ప్రెసిడెంట్ బీ.వీ శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, మహమ్మద్, అస్లాం, ఊకా రాఘవేంద్ర, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్, జెన్నే చంద్రశేఖర్, డైరెక్టర్లు మారుతి ప్రసాద్, ఇర్షాద్, అమునొద్దీన్, కిరణ్, సత్యసాయి జిల్లా హాకీ కోచ్ హస్సేన్ అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసారు.

# వైఎస్సార్సిపి మాజీ మండల కన్వీనర్‌కు మాతృవియోగం

**బత్తలపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**



మృతి చెందిన బగ్గిరి లక్ష్మీదేవమ్మ

బత్తలపల్లి వైఎస్సార్సీపీ మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి మాతృమూర్తి బగ్గిరి లక్ష్మీదేవమ్మ(85) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. మండలంలోని గుమ్మల్లకుంట గ్రామానికి చెందిన లక్ష్మీదేవమ్మ గత కొంత కాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతోంది. బుధవారం మధ్యాహ్నం గుండెల్లో నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులతో తెలపడంతో వారు వెంటనే ఆర్డీటి ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఇక్కడ చికిత్స అందించే లోపే తుది శ్వాస విడిచినట్లు వైద్యులు ప్రకటించారు. దీంతో పార్థీవదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. ప్రజల సందర్శనార్థం ఉంచారు. గురువారం ఉదయం 9 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా లక్ష్మీదేవమ్మ. రామకృష్ణారెడ్డి దంపతులకు ఐదుగురు. కుమారులు. వారు చిన్నతనంలోనే తండ్రి రామకృష్ణారెడ్డిని కొల్పోయారు. దీంతో వారిని పెంచి పోషించడంలో లక్ష్మీదేవమ్మ పాత్ర ఆమోఘం. కష్టపడుతూ పైకి చేరుకున్న కుటుంబం కావడంతో ప్రజల్లో కూడా మంచిపేరును సంపాదించుకున్నారు. ఈ నేపథ్యంలో పెద్ద కమారుడు బగ్గిరి బయవరెడ్డి ఎంపీటీసీగానూ, పెద్ద కోడలు బగ్లిరి త్రివేణి, ఎంపీపీగానూ. నాల్గొవ కోడలు బగ్గిరి నిర్మలమ్మ ఎంపీటీసీగానూ, ఐదవ కుమారుడు బగ్గిరి ఈశ్వర్‌రెడ్డి సహకార సంఘం ఉపాధ్యక్షులుగానూ ప్రజల్లో తిరుగులేని గెలుపు సాధించారు. అలా రాజకీయంగానూ వారి కుటుంబం మంచి పేరు సంపాదించికుంది. లక్ష్మీదేవమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిథి గుర్రం శ్రీనివాసరెడ్డి, నాయకులు ముష్టూర నరసింహారెడ్డి, లింగారెడ్డిపల్లి వెంకటరామిరెడ్డి, జ్వాలాపురం సీతారామిరెడ్డి, రాఘవంపల్లి రంగనాథరెడ్డి, మాజీ సర్పంచు చెడిపోతుల గోపినాథ్. చిట్టిబాల ఓబిరెడ్డి, ఈడిగ కాశప్ప, జాంపుల చంద్రమోహన్, పాల్యం అప్పస్వామి, అప్పరాచెరువు భాస్కరరెడ్డి. నరేంద్ర, వెంకటగారిపల్లి వెంకటరాముడులతో పాట పలువురు పార్టీ నేత కార్యకర్తలు, ఉద్యోగులు తదితరులు పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# విశ్వగురు శ్రీ బసవేశ్వర తత్వం సర్వ మానవాళికి ఆదర్శం

## శ్రీ విరక్తి గవి మఠం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బసవేశ్వర జయంతి వేడుకలు



శ్రీ విరక్తి గవి మఠం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విశ్వగురు శ్రీ బసవేశ్వర జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీ విరక్తి గవి మఠం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మా, విశ్వగురు శ్రీ బసవేశ్వర జయంతిని కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుని జీవితం, ఆయన బోధనలు, సమాజ సంస్కరణలో చేసిన కృషిని స్మరించుకున్నారు. 12వ శతాబ్దానికి చెందిన బసవేశ్వరుడు కులవ్యవస్థ, వర్ణభేదాలు, లింగవివక్షలను తీవ్రంగా వ్యతిరేకించిన మహాను భావుడు. వీరశైవ ధర్మాన్ని స్థాపించి సమానత్వానికి పునాది వేశారు. కర్ణాటకలో బిజ్జల మహారాజు కొలువులో చిన్న ఉద్యోగిగా చేరిన ఆయన, తన ప్రతిభతో ప్రధాన మంత్రిగా ఎదిగారు. సమాజ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన"అనుభవ మంటపం" ప్రజాస్వామ్యానికి ఆద్య రూపంగా నిలిచిందని ప్రసంగకర్తలు పేర్కొన్నారు. "మనుషులందరూ ఒకటే", "శ్రమకు మించిన సౌందర్యం లేదు", "భక్తి కన్నా సత్ప్రవర్తనే ముఖ్యము" వంటి సందేశాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా ఉన్నాయని తెలిపారు. ఆహారం, నివాసం, వస్త్రం, జ్ఞానం, వైద్యం ప్రతి మనిషి హక్కులేనని ఆయన చెప్పిన భావజాలం ప్రస్తుత కాలంలో మరింత ప్రాసంగికమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. హర్షలత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి. సైలజరాణి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. సూర్యనారాయణ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కే. రవిశంకర్, డాక్టర్ కే. శ్రీధర్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు

# సురక్షితంగా ఇంటివద్దనే ఇండోర్ గేమ్స్ ఆడుకోండి

## -వేసవి సెలవుల్లో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



రాకెట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ

**ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

వేసవి సెలవుల్లో బావులు, చెరువులవద్దకు ఈత కొట్టడానికి, చెట్లు ఎక్కడానికి వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా సురక్షితంగా ఇంటివద్దే ఉండి ఇండోర్ గేమ్స్ ఆడుకుంటూ, పెయింటింగ్, డ్రాయింగ్ లాంటి వాటితో కాలం గడపాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ, సూర్‌వైజర్ శేఖర్ సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో 'వేసవి సెలవుల్లో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 వరకు ఎండలో బయటకు వెళ్లవద్దని నీరు, మజ్జిగ ఎక్కువగా సేవించాలని, కూల్ డ్రింకులు తాగొద్దని సూచించారు. పిల్లలపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం షకీలాబాను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా మండల పరిధిలోని రాకెట్ల, ఆమిద్యాల గ్రామాల్లో ప్రజలు, కూలీలకు సీహెచ్‌వో భవాని, ఏఎన్ఎం ఇందిర, హెల్త్ అసిస్టెంట్ రమేష్ వడదెబ్బపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

# లింగ వివక్ష, బాల్య వివాహాలులేని సమాజం మన లక్ష్యం

## - కౌకుంట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి చందన



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి చందన సిబ్బంది

**ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

లింగ వివక్ష, బాల్య వివాహాలులేని సమాజం మన లక్ష్యమని పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మిచందన అన్నారు. పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో ప్రజలకు లింగ వివక్ష, బాల్య వివాహాలవల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మిచందన, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ మాట్లాడుతూ లింగ వివక్ష కారణంగా నేటి సమాజంలో స్త్రీల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోందన్నారు. బాల్య వివాహాలతో ముఖ్యంగా ఆడపిల్లలు ఎన్నో రకాలైన అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి రావడమే కాకుండా టీనేజ్ ప్రెగ్నెన్సీతో తల్లీ బిడ్డ ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. పరిపక్వతలేని కారణంగా కలతలు అధికమై కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయన్నారు. మూఢనమ్మకాలను కూకటి వేళ్లతో సహ తొలగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా పీసీ పీఎన్‌టీడీ, బాల్య వివాహాల నిరోధక చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ యుగంధర్, ఆరోగ్య సహాయకులు ప్రసాదరావు, ఎంఎల్‌హెచ్‌పీలు చందన్న, వెంకటలక్ష్మమ్మ, అంగన్‌వాడీ వర్కర్ వరలక్ష్మి, ఆశ కార్యకర్తలు వన్నూరమ్మ, విరుపమ్మ, సువార్త తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్

## - డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు



**ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్ బుధవారం ఉదయంతిరుమల వెంకటేశ్వరస్వామిను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని శ్రీవారిని ప్రార్థించారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఆయన జపాలి ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనసేన నాయకులు మణికుమార్ పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపల జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్

# మాజీ ఉప సర్పంచ్ జి.వన్నప్పను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

## -త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**



మేజర్ గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ జి.వన్నప్పను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ తాజా మాజీ ఉప సర్పంచ్ జి.వన్నప్పను బుధవారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి పరామర్శించారు. జి.వన్నప్ప అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే శస్త్ర చికిత్స చేయించుకోగా ఉరవకొండ పట్టణంలోని ఆయన ఇంటికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పరామర్శించి త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్సార్‌సీపీ చేనేత నాయకుడు కాసుల ఆంజినేయ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు మరణం దిగ్భ్రాంతిని కలిగించింది

## -సంతాపం ప్రకటించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు మరణవార్త తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈ విషాద సమయంలో ఆయన తనయుడు, సహచర మంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. నాదెండ్ల భాస్కర్‌రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పయ్యావుల కేశవ్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అవార్డు గ్రహీత మీనుగ గోపాల్‌కు ఘన సన్మానం

## - సేవలను కొనియాడిన ఎంఆర్‌పీఎస్ నాయకులు



అవార్డు గ్రహీత మీనుగ గోపాల్‌ను సన్మానిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

**ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

బహుజన సాహిత్య అకాడమీ ద్వారా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్‌ను ఎంఆర్‌పీఎస్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఎంఆర్‌పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు కౌకుంట్ల రవి, డివిజినల్ అధ్యక్షులు ఎం.రామాంజినేయులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మీనుగ గోపాల్‌కు శాలువాకప్పి మాలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మీనుగ రవి, బుడబుక్కల గోపాల్, ఉండబండ నాగేంద్ర, చాకలి గురుస్వామి, ఉండబండ రాజు, ఎల్లప్ప, ఎర్రిస్వామి, ఎర్రగుంట మాజీ సర్పంచ్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్లకు అడ్డుకట్ట వేయండి

## - పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్

**ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**



ఎంఈవో హెచ్.ఈశ్వరప్పకు వినతిపత్రం అందిస్తున్న పీడీఎస్‌యూ నాయకుల దృశ్యం

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కాకుండానే నిబంధనలకు విరుద్ధంగా ఉరవకొండ ప్రాంతంలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా జరుగుతున్న ముందస్తు అడ్మిషన్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లె ప్రసాద్ కోరారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్పకు స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ ముందస్తు అడ్మిషన్లు, ప్రచారం కోసం మండుతున్న ఎండల్లో పాఠశాలల యాజమాన్యాలు ఉపాధ్యాయులను సగం జీతానికి గ్రామాలకు పంపుతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రచారం చేసి అడ్మిషన్లు చేయించకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరింపులకు దిగి మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. డొనేషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి 15 నుంచి 30వేల రూపాయలు వసూళు చేస్తున్నారని వాపోయారు. ట్యూషన్ల పేరుతో సెలవుల్లోనూ పాఠశాలలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారని వాపోయారు. విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్‌కుమార్, అరవింద్, బాబు, సాహెబ్, మహింద్ర తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం ముందు దివ్యాంగుల ధర్నా

## -బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో నిబంధనలు సడలించాలని డిమాండ్

**ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**



తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్‌కు వినతిపత్రం అందిస్తున్న దివ్యాంగులు

దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో నిబంధనలు సడలించాలని కోరుతూ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు బుధవారం కరిబసవేశ్వర విభిన్న ప్రతిభావంతుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో దివ్యాంగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య అధ్యక్షుడు ఎం.రాము, ఉపాధ్యక్షుడు అంజినేయులు మాట్లాడుతూ అర్హత కల్గిన దివ్యాంగులందరికీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాల కొరకు 10 మార్కులు వెయిటేజీ కలపాలని కోరారు. గతంలో ఎంప్లాయిమెంట్ ఆఫీస్‌లో రిజిస్టర్ చేసుకున్న వారికి వెయిటేజీ మార్కులు కలపడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు వయసు ఎక్కువ ఉన్న దివ్యాంగ నిరుద్యోగులకు 10 మార్కులు వెయిటేజీ కలపడానికి ఎంప్లాయిమెంట్ ఆఫీస్‌లో రిజిస్టర్ చేసుకోవడానికి అవకాశం లేదన్నారు. కావున జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఎంప్లాయిమెంట్ ఆఫీస్‌లో రిజిస్టర్ చేసుకునే ఆవకాశం కల్పించడమో లేదా అందరికీ 10 మార్కులు వెయిటేజీ మార్కులు కలపడమో చేయాలని విన్నవించారు. ధర్నా కార్యక్రమానికి సీపీఐ నాయకులు చెన్నరాయుడు, బసవరాజు మద్దతు పలికారు. ధర్నా అనంతరం తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్‌కు ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు వన్నూరుస్వామి, ఈశ్వరప్ప, చంద్రమోహన్‌రెడ్డి, రవన్న, నాగరత్నమ్మ, దేవమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

## - మీనుగ గోపాల్, మంగే రమేష్‌బాబు సేవలను కొనియాడిన సంఘాలు

**ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీతలు మీనుగ గోపాల్, మంగే రమేష్‌బాబును సన్మానించిన దృశ్యం

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డుల గ్రహీతలు డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్, చర్మకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగే రమేష్‌బాబును ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బహుజన సంఘాలు బుధవారం ఘనంగా సన్మానించాయి. పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహం ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో ఇరువురికి షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బహుజనుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషిని గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ అవార్డులను ప్రదానం చేయడం సంతోషకరమన్నారు. వారు మరింత ఉత్సాహంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్తూరు ఆనందరాజు, మారెన్న, చంద్రశేఖర్, హనుమంతు, రహంతుల్లా, భాష, బెంజిమన్, మల్లెల జగదీష్, చెన్నరాయుడు, శ్రీధర్, ఎర్రిస్వామి, పురుషోత్తం, వేణు, నారాయణస్వామి, సురేష్, పోలేరు, ఓబయ్య, రమేష్, సోమశేఖర్, రాజేష్, ప్రసాద్‌నాయక్, పెద్దన్న, ప్రసాద్ నాయక్, వన్నప్ప, ఉపేంద్ర, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# "చదువే ఆయుధం భవిష్యత్తుకు భరోసా"

## బాల్యవివాహాలు, డ్రగ్స్‌పై పరిగి పోలీసుల ఉక్కుపాదం

## విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం

**పరిగి ఏప్రిల్ 22 (ప్రభాత వార్త):**



ర్యాలీలో భాగంగా సర్కిల్ కూడలిలో మానవహారంగా విద్యార్థులు, అధికారులు

సమాజాన్ని పట్టి పీడిస్తున్న బాల్యవివాహాలు, డ్రగ్స్ అనే రెండు రుగ్మతలపై పరిగి పోలీసులు యుద్ధం ప్రకటించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఖిఆపరేషన్ భరోసాఖి పేరుతో మండల వ్యాప్తంగా ప్రత్యేక అవగాహన, నిఘా కార్యక్రమాలను ముమ్మరం చేశారు.మొదటగా విద్యార్థులు అధికారులు, గ్రామంలో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు ఒకే వేదికపై రెండు అంశాలు విద్యార్థులకు దిశానిర్దేశం బుధవారం పరిగి బీరలింగేశ్వర దేవాలయం లోని కల్యాణ మండపం లో జరిగిన మెగా అవగాహన సదస్సులో 500 మందికి పైగా విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పరిగి ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో చైల్డ్ లైన్, ।దిదీళీ, అధికారులు హాజరయ్యారు. బాల్యవివాహాలపై కొరడా: ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ, "14 ఏళ్లకే పెళ్లి చేస్తే అది ముద్దు కాదు, ముప్పు. చదువు ఆగిపోతుంది, ఆరోగ్యం దెబ్బతింటుంది. బాల్యవివాహ నిషేధ చట్టం2006 ప్రకారం ఇది తీవ్రమైన నేరం. పెళ్లిచేసిన తల్లిదండ్రులు, చేయించిన పంతులు, హాజరైన బంధువులు అందరికీ 2 ఏళ్ల జైలు, లక్ష జరిమానా పడుతుంది" అని హెచ్చరించారు. 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

**డ్రగ్స్ మహమ్మారిపై సమరం :** "సరదా కోసం సిగరెట్ ముట్టుకుంటే, చివరికి గంజాయి, సింథటిక్ డ్రగ్స్ వరకు వెళ్తున్నారు. ఒక్కసారి అలవాటైతే ఇక ఆకుటుంబం రోడ్డునపడినట్టే"అని ఎస్ఐఆవేదనవ్యక్తం చేశారు.పాఠశాలల దగ్గర , శివారు ప్రాంతాల్లో గస్తీ పెంచామని, తెలియజేశారు.

**విద్యార్థులకు, తల్లిదండ్రులకు కీలక సూచనలు:** 1. చదువే మొదటి ప్రాధాన్యత: ఆడపిల్లలను 18 ఏళ్లు నిండే వరకు తప్పనిసరిగా చదివించాలి. 2. ఖినోఖి చెప్పడం నేర్చుకోండి: డ్రగ్స్ అలవాటు చేయాలని చూసినా, పెళ్లి సంబంధం తీసుకొచ్చినా ధైర్యంగా నో చెప్పాలి. 3. అపరిచితుల పట్ల జాగ్రత్త: గుర్తుతెలియని వారు ఇచ్చే తినుబండారాలు, కూల్ డ్రింక్స్ తీసుకోవద్దు. 4. సమాచారం ఇవ్వండి: అనుమానం వస్తే 100, 112, లేదా 1098 నంబర్లకు ఫోన్ చేయండి. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.మహిళలపైన అసభ్యంగా ప్రవర్తించిన వారి పైన కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని తెలియజేశారు

**మహిళా అధికారులు మాట్లా డుతూ:** ఆడపిల్లలతో విడిగా సమావేశమై గుడ్ టచ్‌బ్యాడ్ టచ్, సోషల్ మీడియా మోసాలపై అవగాహన కల్పించారు. "మీకు మేమున్నాం, భయపడవద్దు" అని భరోసా ఇచ్చారు, చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై ఫోక్సో వంటి కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని తెలియపరిచారు ఎస్ఐ రవికుమార్ వ్యాఖ్య: "లాఠీ పట్టుకుని భయపెట్టడం మా పని కాదు. చట్టంపై అవగాహన కల్పించి, భవిష్యత్తును కాపాడటమే మా లక్ష్యం. బాల్యవివాహాలు, డ్రగ్స్ లేని పరిగిని చూడాలన్నదే మా కల."కార్యక్రమం చివరలో విద్యార్థులంతా "బాల్యవివాహం చేసుకోం డ్రగ్స్ ముట్టుకోం" అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఎస్ఎన్ గోవిందరెడ్డి, తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు, పోలీస్ సిబ్బంది, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రత్నగిరిలో నీటి కోసం మహిళల నిరసన

**రొళ్ల ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):**



రోడ్డుపై నిరసన తెలుపుతున్న మహిళలు

మండలంలోని రత్నగిరి గ్రామంలో తాగునీటి సమస్యపై మహిళలు బుధవారం రోడ్డెక్కారు. రత్నగిరిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు.కొన్ని రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనతో రోడ్డుపై కాసేపు వాహనాల రాకపోకలు స్తంభించాయి.

# దండి మార్చ్ 2.వీ .. ..మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**పరిగి ఏప్రిల్ 22 (ప్రభాత వార్త):**



కార్యక్రమం లో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు ఆదర్శ్ కుమార్

శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం లో జరిగిన మాదక ద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైబ్రాంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్లైట్ డిగ్రీ కళాశాలలో లో బారి జాతీయ జెండా ప్రదర్శన చేయడం జరిగింది.దండి మార్చ్ 2.వీ విజయవంతం చేయడంలో భాగంగా మాదక ద్రవ్యాలను అరికట్టడం కోసం బలమైన ఉద్యమం చేయాలని దృఢ సంకల్పంతో దేశ ప్రజల్లో డ్రగ్స్ మహమ్మారి పట్ల చైతన్య కలిగించాలని, వేలాదిమంది విద్యార్థులు మరియు యువతతో 100 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన ర్యాలీని నిర్వహించారు మరియు మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి నాయకులు ఆదర్శ్ కుమార్ , బంగారు చంద్ర ,అధ్యాపకులు, , వైబ్రాంట్స్ ఆఫ్ కలాం హిందూపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వాసుదేవ పాల్గొన్నారు.

